వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 24 ఫిబ్రవరి 2024

## కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

**రామాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



మండలంలోని కల్పనాయుని చెరువు పంచాయతీ ముగిరెడ్డిగారిపల్లెలో శుక్రవారం ఉదయం గొర్రెల మందలోకి కుక్కలు చొరబడి 25 గొర్రె లను అక్కడికక్కడే చంపేసినట్లు బాధితుడు తాతి రెడ్డి గంగిరెడ్డి, ఆయన భార్య నాగరత్నమ్మ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ముగిరెడ్డిగారిపల్లెకు చెందిన గంగిరెడ్డికి సంబంధించి ఊరు బయట కంచ ఏర్పాటు చేసి అక్కడ రోజు గొర్రెలు తోలేవాడని రోజు మాదిరిగానే గొర్రెలను కంచెలో తోలాడు. శుక్రవారం తెల్లవారుజామున కుక్కలు మందలోకి పోయి మొత్తం 25 పెద్దవి, చిన్న గొర్రెలను చంపే శాయని తెలిపారు. అప్పులు చేసి కొనుగోలు చేసుకొని వాటిని పెంచుకుంటూ ఉండేవార మని గొర్రెలు చనిపోవడంతో బాధితుడు రోడ్డున పడే పరిస్తితి ఏర్పడిందని బాధితులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న పశుసంవర్ధక అధికారి డా.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి గ్రామానికి చేరుకొని కుక్క కాటుకు మృతి చెందిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. గొర్రెలకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో మీకు ప్రభుత్వం నుంచి డబ్బులు రావని తెలపడంతో బాధితులు కుంగిపోయారు.

## నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించిన జగన్

### ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

**వేంపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



జగన్ ప్రభుత వ్వం నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించిందని, రాబోయే ఎన్నికల్లో యువతే వైఎస్ఆర్‌సీపీని ఓడిస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకువస్తాం, ఖాళీగా ఉన్న 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం, ప్రతి ఏటా జనవరి 1న జాబ్‌క్యాలెండర్ విడుదల చేస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందన్నారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 6000 పోస్టులతో దగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు కాంగ్రెస్‌పార్టీ శాంతియుతంగా చలో సెక్రెటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలమ్మను, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ నిర్వహిస్తుందని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. కాంగ్రెస్‌తోనే యువత భవిష్యత్తు ఉంటుందని తులసిరెడ్డి భరోసా ఇచ్చారు.

# దశాబ్దాలుగా ఉపాధి కరవు..!

### కొనసాగుతూనే వస్తున్న నిరుద్యోగులపై నిర్లక్ష్యం..!

### అన్నమయ్య జిల్లాలో వనరులున్నా పరిశ్రమలపై దృష్టి పెట్టని వైనం

**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**







అన్నమయ్య జిల్లాలో దశాబ్దాలుగా ఉపాధి అవకాశాల కరవును పట్టించుకునే నాధుడే కరవయ్యారు. పరిశ్రమల స్థాపనకు అవసర మైన వనరులకు కొదవలేదు. అయినా దశాబ్దా లుగా ఇక్కడ నిరుద్యోగ యువతపై నిర్లక్ష్యం కొనసాగుతున్నది. అర శతాబ్దం నుండి ఇక్కడి ప్రజాప్రతినిధులు నిరుద్యోగ యువత ప్రయోజనా లకు సంబంధించి ఒరగబెట్టిందేమి లేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వృక్ష, ఖనిజ సంపదకు జిల్లా ప్రసిద్ధి చెంది ఉంది. ఇక్కడ లభించే బరైటీస్ ఖనిజంతో పాటు ఎర్రచందనానికి ప్రపంచం లోనే అత్యధిక డిమాండ్ ఉంది. అంతకు మించి పండ్ల తోటలకు ప్రసిద్ధి. ఇక్కడ లభించే పండ్లు, వృక్ష, ఖనిజ వనరుల ఆధారంగా స్థానికంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు వీలున్నా దశాబ్దాలుగా ఇక్కడి నుండి ఎన్నికవుతూ వస్తున్న ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం. మామిడి పండ్ల సీజన్‌లో జిల్లా నుండి వందలాది వాహనాల్లో దేశంలోని వివిధ నగరాలకు మామిడి పండ్లు రవాణా అవుతుంటాయి. లక్షల ఎకరాలలో మామిడి తోటలు జిల్లాలో విస్తరించి ఉన్నాయి. అరటి, నిమ్మ, బొప్పాయి, టమో టా, తమలపాకు తోటలకు ప్రసిద్ధి చెందింది. పెన్నా, చెయ్యేరు, గుంజన, పుల్లంగేరు నదులు జిల్లాలోనే ఉన్నాయి. చెయ్యేరు ఆధారంగా అన్నమయ్య, ఫించా జలాశయాల నిర్మాణం జరిగి వరదల్లో కొట్టుకొనిపోయినా పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. గాలేరు-నగరి ప్రాజెక్టు కాలువ పనులు పూరి చేస్తే ఈ నదులు సాగునీటితో కళకళలాడుతాయి. ఇక్కడ ఉన్నటువంటి వనరులను ఇతర ప్రాంతాలకు తరలించడం కంటే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్య ను తొలగించే చర్యలో భాగంగా పారిశ్రామికవేత్తలను మన ప్రాంతాలలోనే పెట్టు బడులు పెట్టే విధంగా ఆకర్షించి ప్రభుత్వ రాయితీలు కల్పించి ఈ ప్రాంతాల్లో భారీ పరిశ్రమలను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతి నిధులను స్థానిక నిరుద్యోగ యువత కోరుతుంది. ఈ విషయంపై అనేకమార్లు స్థానిక ప్రజాప్రనిధులు, ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి గతంలో తీసుకొచ్చినా ఫలితం లేదంటు న్నారు. స్థానికంగా ఉండే వనరులతోనే పారిశ్రా మికాభి వృద్ధి చేసేందుకు అవకాశ మున్న విషయాన్ని గుర్తించడం లేదంటున్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక పోవడం వర్షాలపై వ్యవసాయం ఆధార పడడం కారణాలతో విధి లేక ఇక్కడివారు గల్ఫ్‌దేశాలకు అర శతాబ్దంగా వెళుతున్నారని, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తే భార్యా బిడ్డలను వదలి గల్ఫ్ దేశాలకు బానిసలుగా వెళ్లే దుస్థితి నుండి ఇక్కడి యువతను, మహిళలను కాపాడినవారవుతారం టున్నారు. కనీసం ఈ ప్రాంతంలో వర్షాలపై ఆధారపడకుండా గాలేరు-నగరి ప్రాజెక్టు రెం డవ కాలువ నిర్మాణ మైనా పూర్తి చేసి ఉంటే చాలావరకు రైతాంగం సమస్యలు తీరి ఉం డేవి. ప్రస్తుతం పది ఎకరాలున్న రైతన్న సైతం గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లే దుస్థితి ఉంది. గతంలో నందలూరులో ఆల్విన్ కర్మాగారం అనేక మంది నిరుద్యోగ యువతీ యువకులకు కల్ప తరువు గా ఉండేది. ప్రస్తుతం మూసేశారు. తిరిగి ఈ ప్రాంతంలో అలాంటి స్థాయిలో ఫ్యాక్టరీని తిరిగి నెలకొల్పాలని ఆ దిశగా అడుగులు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అరటి, బొప్పాయి, మామిడి, నిమ్మ తదితర పంటలు నిల్వ ఉం చుకునేందుకు అవసరమైన శీతల గిడ్డంగుల ఏర్పాటు, వాటి సంబంధమైన ఆధారిత పరి శ్రమలను కూడా నెలకొల్పి రైతులకు, నిరుద్యో గులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎన్నో అవకాశాలున్నప్పటికి స్థానిక ప్రజాప్రతి నిధులు దశాబ్దాలుగా పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించకపోవడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరం. కొత్తగా ఎంపిక కానున్న ప్రజాప్రతినిధులైనా ఈ అంశాలపై దృష్టి సారించి నిరుద్యోగ యువతను ఆదుకోవాల్సి ఉంది. ఇకపోతే ఇప్పటికైనా ఇక్కడ లభించే వనరుల ఆధారంగా పారిశ్రామికాభివృద్ధి వైపు దృష్టి సారించడమో, స్థానికంగా సాగునీటి వనరులు అభివృద్ధి పరచడమో చేయాలని అన్ని వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.







## డిజిటల్ విధానంలో నాణ్యమైన పెట్రోల్ విక్రయం

### రాష్ట్రంలో కొత్తగా 1500 బస్సులు కొనుగోలు

### ఆర్టీసి ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డి, ఎండి తిరుమలరావు



**మదనపల్లె, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

వాహనదారులకు డిజిటల్ విధానంలో నాణ్యతమైన పెట్రోల్ విక్రయ విదానం చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆర్టీసి ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డి, ఆర్టీసి ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావులు తెలిపారు. శుక్రవారం మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో ఆధ్వర్యంలో భారత్ పెట్రోలింగ్ కంపెని లిమిటెడ్ పెట్రోల్ బంకును వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్టీసి సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ పెట్రోల్ బంకు ద్వారా వాహనాలకు నాణ్యమైన పెట్రోల్‌ను విక్రయించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 1500 బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 1000ఎలక్ట్రికల్ బస్సులు కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. నెలకు వంద బస్సులు చొప్పున రాష్ట్రంలో నిత్యం కొనుగోలు చేస్తుంటామన్నారు. మదనపల్లెకు కూడా త్వరలో 15బస్సులు కొత్తగా రానున్నట్లు తెలిపారు. ఆర్టీసి సంస్థ అభివృద్దే ధ్యేయంగా పనిచేయడం జరుగు తుందన్నారు. ప్రయాణీకుల సౌకార్యర్థం ఆర్టీసి సర్వీసులను అధనంగా నడప నున్నట్లు తెలిపారు. ప్రయాణీకులు చెయ్యి ఎత్తిన చోటల్లా బస్సు ను ఆపేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. అనంతరం డిపో ప్రాంగణంలో మొక్కలు నాటి ఎలక్ట్రిసిటి బస్సు చార్జింగ్ పాయింట్‌ను పరిశీలించారు. ఆర్టీసి వన్ అండ్ టూ డిపోల గ్యారేజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఉద్యోగి ఆర్టీసి సంస్థ అభివృద్ధికి సహకరించా లన్నారు. సంస్థను లాభాల వైపు ఉండేలా ఉద్యోగులు బాధ్యత వహించా లన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన ఆర్టీసి ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. వన్‌డిపో పనితీరు పట్ల డిపో మేనేజర్ వెంకట రమణారెడ్డిని అభినందించారు. గ్యారేజి, వన్‌డిపో లాభాలో ఉన్నందున ప్రసం శించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, నారధరెడ్డి, ఆర్టీసి బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి, ఈడి గిడుగు వెంకటేశ్వర్‌రావు, డిపిటిఓ రాము, వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి, సూపర్‌వైజర్లు ఆర్టీసి డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన టమోటా పంట

**గాలివీడు, ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):**



అన్నదాత రోజంతా శ్రమించి వ్యవసాయం చేసి తాను పండించిన పంటలతో పది మందికి కడుపు నింపుతూ బతుకుతున్నాడు. నిత్యం నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న రైతుకు అనుకోకుండా టమోటా ధరలు పెరిగి రైతుల జీవితాలలో ప్రస్తుతం వెలుగులు నింపు తున్నాయి. తమ జీవితాలు బాగుపడుతున్నాయని ఆశతో టమోటా రైతు ఆనందం వ్యక్తం చేస్తున్న తరుణంలో వారి ఎదుగుదలను ఓర్వ లేని కొంత మంది వ్యక్తులు వివిధ రకాలుగా టమాటా రైతుకు పంట నష్టం కలిగిస్తూ వస్తున్నారు. ఇలాంటి కోవకే చెందిన ఓ సంఘటన గాలివీడు మండలం గోరాన్‌చెరువు గ్రామం కరిమి రెడ్డి గారి పల్లె సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. వివరాలలోకి వెళ్లితే.. కరిమిరెడ్డిగారిపల్లెకు చెందిన కసిరెడ్డి వెంకట శివారెడ్డి టమోటా పంటను ఏడాది కాలం నిరంతరంగా ఉండేటట్లు పంట పెడుతుంటారు. వీరి సొంత భూమిలోని సుమారు 3 ఎకరాలలో సుమారు రూ.5 లక్షలు ఖర్చు చేసి టమోటా పంటను సాగు చేశారు. టమోటా కోత దశలో ఉందని టమాటా ధరలు బాగున్నాయని ఆశాభావంతో కుటుంబం మొత్తం టమాటా పంటపై ప్రత్యేక శ్రద్ధను చూపినట్లు తెలిపారు. రాత్రివేళల సైతం టమాటా పంట వద్ద కాపలా ఉంటున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో పంటను పరిశీలించి ఇంటికి వెళ్లామని అన్నారు. ఇంతలోనే గుర్తు తెలియని వ్యక్తులు తాము సాగు చేసిన 2 ఎకరాల టమోటా తోట చుట్టూ అగ్నికి ఆహుతైందని తోటకు వాడిన కట్టెలు కాలిపోయాయని ఆ సెగతో పంట కాలిపోయిందన్నారు. ఎన్నో ఆశలతో టమాటా పంటను సాగు చేశామని, ప్రస్తుతం మంచి ధరలు ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు వలన పంట సుమారు లక్ష రూపాయల వరకు తీవ్ర నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు రైతు కుటుంబం పడిన శ్రమను ఓర్వలేని వారు నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై ఉద్యానవన శాఖ అధికారికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందజేయాలని తమను ఆదుకోవానలి కసిరెడ్డి డిమాండ్ చేశారు.

### రోడ్డు భద్రతాచర్యల ఆంక్షలు

## మరింత కఠినతరం చేయండి

### రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు

**కడప ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



ప్రయాణీకుల ప్రాణ భద్రత కోసం చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని.. కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ వి.విజయ్ రామరాజు తోపాటు కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ సుధాకర్, కమిటీ మెంబర్ కన్వీనర్ డిటీసీ మీరా ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై పోలీస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని... సంబందిత ఇంజనీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకా లంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిని ఎవరు గమనించినా.. అలాంటి వారి వాహనం నెంబరు కనిపించేలా ఫోటో తీసుకుని.. సిటిజన్ పోలీసింగ్ వాట్సప్ నెంబర్ : 9542800800 కు కంప్లైంట్ చేయాలని.. కంప్లైంట్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇలా రహదారుల భద్రత కోసం ప్రజల సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి. సీఈవో సుధాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో, మానవతా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన

**ఖాజీపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



గత సీజన్‌లో పంట దిగుబడి సరిగా లేక నష్టాన్ని ఎదుర్కొన్న రైతు ఆశ చావక మరోమారు పైరు పెట్టాడు. కానీ ఈసారి కరెంట్ రూపంలో రైతుకు షాక్ కొడుతోంది. సాధారణంగా 9గంటల నిరంతర విద్యుత్ సరఫరాని ఇవ్వాల్సిన ప్రభుత్వం 7గంటలకు కుదించింది. పోని అదయిన సక్రమంగా ఇస్తున్నారా అంటే అదీ లేదు. 30నిమిషాలు కరెంట్ ఉంటే 10నిమిషాలు కరెంట్ పోతోంది. దీంతో నీళ్ల పారుదలకు తీవ్ర అంతరాయం కలుగుతూ కళ్ల ఎదుటే పంటలు ఎండిపోతుంటే రైతు గుండె మండుతోంది. ఖాజీపేట ఇంచార్జీ ఏఈకి ఏ ఫీడర్‌లో ఏ సమయానికి కరెంట్ ఇస్తునారు తదితర విశయాలపై అవగాహణ లేకపోవ డంతో ఈ దుస్థితి దాపురించింది అని రైతులు ఆరోపిస్తున్నారు. కనీసం ఫోన్‌లో కూడ అందుబాటులోకి రావడం లేదని రైతులు వాపోతున్నారు. బోర్లకు కరెంట్ కోసం రైతులు రోడ్డెక్కె పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది. వ్యవసాయానికి రోజు 9గంటల విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం నాలుగు గంటలు కూడ విద్యుత్ సరఫరా చేయడం లేదు. బోర్లపై ఆధారపడి సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండుతున్న పంటలను కాపాడుకునేందుకు కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలని శుక్రవారం నాడు సుంకేసుల రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అక్కడి ఇంచార్జ్ ఏఈ సరిగ్గా స్పందించకపోవటంతో ఉన్నతాధికారుల దృష్టికి సమస్యని తీసుకెళ్లామని రైతులు తెలిపారు. విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయి మహాప్రభో అని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోతలతో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు రైతులు కూడ పంటను కాపాడుకునేందుకు ఆందోళన బాట పట్టే పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది. వారం రోజులుగా పరిస్థితి దారుణంగా ఉందని రోజుకు 9గంటలు విద్యుత్ ఇవ్వాల్సి ఉంటే నాలుగు గంటలు కూడ అందడం కష్టమే అని పంటలు ఎండిపోతుంటే చూడలేక సబ్ స్టేషన్ దగ్గరికి ధర్నాకు వచ్చామన్నారు. రైతుల పరిస్థితి ఇలా ఉంటే గృహాలకు విద్యుత్ సరఫరా లో ఏర్పడిన లోపాల వలన శుక్రవారం తెల్లవారుజామున అగ్రహారం గ్రామంలో విద్యుత్ హై ఓల్టేజ్‌తో ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. పది ఫ్యాన్లు, మూడు టీవీలు, రెండు ఫ్రిజ్‌లు, సెల్‌ఫోన్‌లతో పాటు ఖరీదైన ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నాశమం అయ్యాయని బాధితులు చెబుతున్నారు. తెల్లవారుజామున పెద్ద శబ్దాలు రావడంతో అందరూ ఆందోళన చెందారు. అగ్రహారం గ్రామంలోని ప్రతి ఇంట్లోనూ ఈ పరిస్థితి నెలకొనడంతో గ్రామస్థులను విద్యుత్ అధికారులను నిలదీశారు. దీని కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేసి, నష్టపోయిన వాటికి పరిహారం ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

### విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన

## అధ్యాపకునికి దేహశుద్ధి

### రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు

**రాజంపేట, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**



విద్యార్థుల్లో ఉనికిని నెలకొల్పాల్సిన ఉపాధ్యాయులు,ఉన్మాదులుగా ప్రవర్తిస్తున్న వైనం, శుక్రవారం రాజంపేట పట్టణంలోని నారాయణాద్రి పాలిటెక్నిక్ కళాశాలలో వెలుగు చూసింది. కళాశాల ఆడపిల్లల పట్ల బాగా చదివిస్తానని నమ్మబలికి, అసభ్యకరంగా ప్రవర్తించిన అధ్యాపకుడు జయప్రకాష్ నారాయణ కు కళాశాల విద్యార్థులు శుక్రవారం బాగా దేహశుద్ధి చేశారు. ఈ సందర్భంగా వారు, విద్యార్థుల పట్ల ఉన్మాదిగా వ్యవహరిస్తున్న అసభ్యకర ప్రవర్తన,కలిగిన అధ్యా పకుడు జయప్రకాశ్ నారాయణను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ విద్యార్థిలు రోడ్డుపైకెక్కి బయటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు, విద్యార్థులు, మాట్లాడుతూ జయప్రకాష్ నారాయణ ఉన్మాదైన అధ్యాపకుడు. పేద విద్యార్థులను,దత్తత తీసుకొని చదివిస్తానంటూ వారిని నమ్మ బలికించి, అక్కున చేర్చుకుని అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు. ఎన్నో రోజులుగా, ఈ అధ్యాపకుని అరాచకాల పట్ల కళాశాల బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రన్నారు. విధిలేని పరిస్థితిలో ఆయన చేస్తున్న అఘాయిత్యా పనులకు బాలికలు ఓపిక నశించి చివరకు వాటిని, ఆయన చేసే అఘాయిత్యా పనులను,శుక్రవారం బయట పెట్టడంతో విద్యార్థులందరూ ఏకమై అధ్యాపకునికి దేహశుద్ధి చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కూడా కళాశాలలో చదువుతున్న ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ అధ్యాపకుడు చేస్తున్న అఘాయిత్యాలను తెలుసుకొని ఆయనపై కేసు నమోదు చేసి శిక్షించనున్నట్లు కూడా తెలిపారు.

## వస్తువుల నాణ్యతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**రామాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

వస్తువుల నాణ్యతా ప్రమాణాలపై ప్రతి ఒక్క విద్యార్థినీ అవగాహన కలిగి ఉండాలని కస్తూర్బా బాలికల పాఠశాల ఎస్ఓ పుష్పలత అన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో బీఐఎస్ క్లబ్ ఏర్పాటు చేసిన నాణ్యతా ప్రమాణాలపైన శుక్రవారం విద్యార్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వస్తువుల నాణ్యత ప్రమాణాలపైన వినియోగదారుల రక్షణ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లు ప్రశంసా పత్రాలను అందజేశారు. వ్యాసరచన పోటీలను డైట్ స్కూల్ ఉపాధ్యాయుడు నాగరాజు, ఫిజిక్స్ సబ్జెక్టును విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మెంబర్ శారదమ్మ, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీ ఆచన్ యూనివర్సిటీతో అన్నమాచార్య ఒప్పందం

### రెండేళ్లిక్కడ, మరో రెండేళ్లు అక్కడ

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



జర్మనీలోని ప్రముఖ యూనివర్సిటీ ఆచన్‌తో బోయినపల్లి అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ విద్యకు సంబంధించి కీలక ఒప్పందం చేసుకుంది. శుక్రవారం జర్మనీ నుంచి ఆచన్ యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ ఇన్‌బ్రెండ్ మార్క్కట్, డాక్టర్ సందీప్‌పాటిల్ వచ్చారు. అన్నమాచార్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణతో కలిసి జర్మన్ యూనివర్సిటీతో ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఐటిఎస్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ జర్మనీలో ఆచన్ యూనివర్సిటీలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధించిందనీ, ఆ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడ రెండేళ్ల పాటు విద్యను అభ్యసించాక మిగతా రెండేళ్లు ఆచన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించాల్సి ఉంటుందని తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు ప్రధానంగా జర్మనీలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎఐటిఎస్ వైస్‌ఛైర్మన్ ఎల్లారెడ్డి, డీన్‌లు, హచ్‌ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతుల ప్రాణాలు తీయడం అమానుషం

### సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం పార్టీల అందోళన

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



దేశానికి పట్టెడు అన్నం పెట్టే రైతుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఉద్యమం చేస్తున్న వారిపై తూటా ప్రయోగించి భాష్ప వాయువు ప్రయోగించి ప్రాణాలు తీయడం అమానుషమని, కా ంగ్రెస్, వామపక్షనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ప్రాణాలు హరించిన మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ రహదారిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద, ఎఐటియుసి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు మహేష , నాయుడు, సికిందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం, కాంగ్రెప్ ఇన్‌చార్జి భాస్కర్

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



విద్యుత్తు కార్యాలయం నందు శుక్రవారం దివ్యాంగులకు కడప విద్యుత్తు ఉద్యోగులు సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఈఈ జి శ్రీనివాసులురెడ్డిలు, శిరీష వారి బృందం సహకారంతో దివ్యాంగులకు దుప్పట్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఆల్ ఆఫ్‌యూ దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా చలికాలంలో దివ్యాంగులకు దుప్పట్లు అందించిన దాతలకు ఆ దేవుడు చల్లగా చూడాలని కోరడం జరిగింది. ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్ చలపతిరావు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## కడప టీడీపీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య సెల్ఫీ ఛాలెంజ్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



కడప నగరంలో శిల్పారామం సమీపంలో ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణా నికి 2013 సంవత్సరంలో అప్పటి మైనార్టీ మినిస్టర్ అహంతుల్లా రూ.5కోట్ల వ్యయంతో శంకు స్తాపన చేసి నిర్మాణం మొదలు పెట్టడం జరిగింది. తరువాత వచ్చిన ప్రభుత్వం చంద్రబాబునాయుడు కూడా ఆ నిర్మాణాన్ని రూ.4కోట్లతో కొనసాగించిన తరువాత జగన్ ప్రభుత్వం కోవిడ్ పేషెంట్లకు వాడుకుందన్నారు. రాజారెడ్డి పేరు మీద ఉన్న స్టేడియం మాత్రం వంద కోట్లు విడుదల చేసి రాత్రి పగలు నిర్మాణం చేసి కంప్లీట్ చేశారు. సంతోషమే కానీ పక్కన నిర్వీర్యంలో ఉన్న దేశా నికి ఎనలేని సేవ చేసి తన కుటుంబాన్ని సైతం నాశనం చేసుకొని దేశానికి అత్యంత గౌరవాన్ని పెంచే విధంగా భారత రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ పేరు మీద ఉన్న భవనం మీకు కనిపించలేదా అని ప్రశ్నించారు.

## విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలి



కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కడప వైవీయూలో విద్యార్థుల ఆరోగ్యానికి కారకులైన వారిపై నివారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రిజిస్టర్ వెంకట సుబ్బయ్యను ఆర్ ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఎస్ఎఫ్ఐ యూనివర్శిటీల కన్వీనర్ ఎమ్మార్ నాయక్, ఆర్‌వీఎస్ జగదీష్, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు కలిసి వినతిపత్రం అందించారు. వైవీయూలో తరచూ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని వెంటనే ఇలాంటి అంశాలపై పూర్తి దృష్టి సారించాలన్నారు. అనారోగ్యం బారిన పడిన విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయాలని కోరడం జరిగింది. ప్రత్యేకంగా హాస్టళ్లకు సంబంధించిన అధికారులను నియమించాలని భోజన వసతుల కల్పనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. ఇలాంటి సమస్యలు పునరావృతమైతే పెద్దఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## వైవీయూ విధ్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలి

### ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కలుషిత ఆహారంతో తరచూ అనారోగ్యం పాలవుతున్న యోగివేమన విశ్వవిద్యాలయం విధ్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించి వారికి న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయంలో వారం రోజులుగా ఫుడ్ పాయిజనింగ్ వల్ల వందలాది మంది విధ్యా ర్థులు ఆసుపత్రుల పాలవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గతంలో కూడ ఇదే పరిస్థితి తలెత్తినప్పుడు ఆందోళన చేసిన విధ్యార్థులను కేసులు పెట్టిస్తామని బెదిరించి వారి నోర్లను మూయించారన్నారు. వారి భోజనానికి సంబంధించిన ఖర్చులను ప్రభు త్వమే అందిస్తున్నప్పుడు యాజమాన్యం ఎందుకు వారికి పరిశుభ్రమైన ఆహారం అందిం చడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భావిభారత పౌరుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఇదేనా అని నిలదీశారు. విధ్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని భవిశ్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## మిల్క్ అనలైజర్‌ల కొరకు ధరఖాస్తు చేసుకోండి

ముద్దనూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేష్ ప్రభుత్వము 10వ తేది జనవరి 2024న జీఓ నెంబర్-2 ద్వారా మిల్క్ యాక్ట్ 2023(ది ఆంధ్రప్రదేష్ మిల్క్ ప్రోక్యూర్‌మెంట్ ప్రొటెక్షన్ ఆఫ్ ఫార్మర్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్డ్ రూల్స్, 2023)ను అమలులోకి తేవడం వల్ల దాని ప్రకారం మిల్క్ అనలైజర్‌ను ఉపయో గించి పాల సేకరణ చేసే ప్రతి పాలకేంద్రము, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్స్ లేదా పాల డైరీలు ఎవరైతే మిల్క్ అనలైజర్ ఉపయోగించుకున్నారో వారందరూ కూడ మార్చి 10వ తేదిలోగా వెయ్యి రూపాయలు చెల్లించి ఏహెచ్‌డి. ఏపీటీఆన్‌లైన్.ఇన్ వెబ్‌సైట్‌లో వారి మిల్క్ అనలైజర్‌లకు కచ్చితంగా అప్లై చేసుకోవాలని కొత్తపల్లి గ్రామ పశువైద్యాధికారి డా.వాసా శ్రీనివాసా తెలి పారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జగన్ పాలనపై సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్న ప్రజలు

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నా రని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో వార్డు కౌన్సిలర్ గుర్రం లావణ్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెల్లి జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివ రిస్తూ మరోసారి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పం వల్లే జగన్‌కు సాధ్యమైంది అన్నారు. అందుకే వైసిపి ఎమ్మెల్యే అభ్య ర్థులకు గెలుపు నల్లేరు మీద నడకే అని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలవడం తన బాధ్యత అన్నా ప్రజలే గెలిపించు కుంటారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మెన్ పాతకోట బంగారు ముని రెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, కౌన్సిలర్‌లు వరికూటి ఓబుల్‌రెడ్డి, షేక్ కమాల్‌బాష, సత్యం, రాగుల శాంతి, కోఆప్షన్ సభ్యు లు మల్లి కార్జునయాదవ్, వైసిపి జిల్లా అదికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఏపీ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ, వైసిపి నాయకులు స్నూకర్ భాస్కర్, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తాహిర్‌కు టీడీపీ కండువా వేసిన చంద్రబాబునాయుడు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



హైదరాబాదులోని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు నివాసంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీని వాసరెడ్డి ఆధ్వర్యంలో జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సామా జిక సేవకుడు డా.ఎస్ఎండీ తాహిర్ టీడీపీలో చేరారు. తాహిర్‌ను కండువా కప్పి టీడీపీలోకి చంద్రబాబునాయుడు ఆహ్వానించారు. చంద్రబాబు మాట్లాడుతూ మైనార్టీలకు మేలు జరిగే ప్రతి పనిలో ముందుం టామని జిల్లా మైనార్టీలు, మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. మైనార్టీల ఎదుగుదలకు పెద్దపీట వేస్తామన్నారు.

## మహిళా ఆత్మహత్యపై నిందితుడు అరెస్ట్

ముద్దనూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



స్థానిక భార్గవి స్కూల్ సమీపం లో నివాసం ఉంటున్న షబానా భర్త వేధింపులు తాళలేక మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన విదితమే. ఈ ఘటనపై మృతురాలి తండ్రి జాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకొని విచారణలో భాగంగా మృతురాలి భర్త మహమ్మద్ బాషను శుక్రవారం ముద్దనూరు నాలుగు రోడ్ల కూడలి సమీపంలో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. శుక్రవారం జమ్మల మడుగు కోర్టు నందు హాజరు పరిచి నిందితున్ని కోర్టుకు హాజరుపరిచి రిమాండ్ పంపి నట్లు పోలీసులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఈఆర్వో

దువ్వూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను నియోజక వర్గం ఈఆర్వో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రమోహన్ పరిశీ లించారు. ఆయన దువ్వూరు, పుల్లా రెడ్డిపేట, పోలింగ్ కేంద్రాలు పరిశీ లించి అక్కడ వసతులు, ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్తు ఉండాలన్నారు. వికలాంగులు ఓట్లు వేసేందుకు ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద బీఎల్‌ఓల వద్ద ఉన్న ఓటర్ల జాబితా పరిశీలించి ఎప్పటి కప్పుడు ఓటర్ల నమోదు చేయాలన్నారు. మరణించిన వారి ఓట్లు తొలగించాలని తెలిపారు. శుక్రవారం సుమారు 20 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. తహసీల్దారు ఉమారాణి, డీటీ ఆలీఖాన్, ఆర్ఐ జాన్సన్ పాల్గొన్నారు.

## టిడిపి అధికారం చేజిక్కించుకోవడం తథ్యం

### టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనకు చమరగీతం పాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం చేజిక్కించుకుటుందని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నానగర్ దర్గావీధిలో నిర్వహించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆయన సతీమణి మోనికారెడ్డి, సోదరి హరితారెడ్డి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటిం చిన మినీ మేనిఫెస్టోలోని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, కమళాపురం మజీద్, మైనుద్దీన్, ముజాయిద్దీన్, రామచంద్రారెడ్డి, దస్తగిరి, బూసి, సురేష్, హను మంతురెడ్డి, కిట్టూ, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బాబుల్‌రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, పొట్టిపాటి గంగాధర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, బాష, అంగడి శ్రీనివాసుల రెడ్డి, పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బాలచరణ్‌కుమార్, రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీరప్రతాప్ రెడ్డి, బందారు గుర్రప్ప, శివనర్సింహులు, ఉస్మాన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజధాని ఏదంటే చెప్పకోలేకపోతున్నాం

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 71వ రోజు కొత్తపల్లె పంచాయతీ లోని ప్రకాష్‌నగర్ నందు తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, నంద్యాల కొండారెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగ మునిరెడ్డి, బచ్చుల వీరప్రతాప్, స్థానిక నాయకులు సయ్యద్ ఖాసీం, వివేకానంద కాలనీ గంగాధర్, శివ, షరీఫ్, ఫక్కిరయ్య, నాయని మురళీకృష్ణ, వంశీ కృష్ణ, అరవశివ, ప్రహ్లాద, ప్రవీణ్ చంద్ర, తుపాకుల రామసుబ్బయ్య, ఓబులేసు, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న, పుల్లయ్య, నరసింహులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు పథకాలను అందిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అండగా నిలిచారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు డ్వాక్రా సంఘాల మహిళలకు విడతల వారీగా రుణమాఫీ చేయడం విశయంలో చెప్పిన మాట నిలబెట్టుకున్న సీఎం జగనన్నా అని వివరించారు. పొదుపుసంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ముఖ్య ఉద్దేశంతో మహిళలకు వైకాపా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. మరో సారి సీఎంగా జగనన్నను చేసుకుంటే ఇలాంటి పథకాలు అందుతాయన్నారు. ప్రజలు ధర్మం వైపే నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, జడ్పీటీసీ జేష్టాధి శారద, జేసీఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ శివలక్ష్మి, ఉపసర్పంచ్ నరేంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లారెడ్డి, పీహెచ్‌సీ వైద్యులు శివప్రసాద్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సీఎం సురేష్ నాయుడు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



8వ వార్డ్ సంజీవ్‌నగర్ పెద్ద గుంత వద్ద నుండి బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలకు ప్రజలకు వివరిస్తూ టిడిపి రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వీఎస్ ముక్తియార్, మాజీ మండలాధ్యక్షుడు శెట్టిపల్లె ప్రభాకర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, విజయ్‌బాస్కర్ రెడ్డి, చలమయ్య, బీటెక్ బాష, చెన్నయ్య, జమాల్, షబ్బీర్, ఖలీల్‌బాష, దాదాపీర్, మైను, మస్తాన్, సారధినాయుడు, సందీప్‌నాయుడు, రవి, జనసేన వంశి, దస్తగిరి, చెన్నయ్య, నిజాం, నాయబ్‌రసూల్, వెంకటరమణ నాయుడు, రమణారెడ్డి, కృష్ణయ్యనాయుడు, గోపాల్, పల్లి సాయి, రామ్, జయరాజ్ పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

గోపవరం,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త;



ఆరోగ్యం పట్లా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా టాస్క్ పోర్సు కమిటీ అదికారి రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మడకలవారి పల్లె సచివాలయంలో వైద్యశాఖకు సంబందించిన రికార్డులను తనికీ చేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటి కప్పుడు వైద్యుల సలహాలను పాటించి మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలన్నారు.అనంతరం అనీమియా, గర్బవతులు,మరి కొందరి రక్తపరీక్షల రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో వైద్యులు శరత్‌చంద్రా,డిపిహెచ్ఎన్ఓ భారతి,ఏఎస్ఓ జాకబ్,ఆర్‌సిహెచ్ నారాయణ, సిహెచ్ఓ గౌస్,హెల్త్‌సూపర్ వైజర్ శివరామిరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై పాత్రికేయులపై దాడి చేయడం దారుణం

### - కాంగ్రేస్ పార్టీ ప్రతినిధి విజయజ్యోతి

గోపవరం,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త;



మహిళలపై పాత్రికేయులపై దాడి చేయడం దారుణం అని కాం గ్రేస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది విజయజ్యోతి అన్నారు. మండలం లోని మొల్ల పర్యాటక కేంద్రం వద్ద శుక్రవారం విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీవల్లనే నిరుద్యోగ నిరూ ్మళన, ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంటు, రుణమాఫీ, ధాన్యానికి గిట్టుబాటు ధరలు లభిస్తాయన్నారు. షర్మిళా మేడం ఆద్వర్యంలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పాత్రికేయులపై వరుస దాడులు జరగడం చాలా భాదాకరమన్నారు. ఆడ బిడ్డలకు రక్షణ కొరవడిన ఈ సమయంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావల్సి న అవసరం ఉందన్నారు.

## తాగునీటికి రోడ్కెక్కిన మహిళలు

మైదుకూరు పిబ్రవరి 23,ప్రభాత వార్త



మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గత 10 రోజుల నుండి తాగు నీరు రావడం లేదని శుక్రవారం వార్డు మహిళలు బిందెలతో రోడ్డుపై బైటా యించి నిరసన తెలియజేశారు. తాగునీటి పరిష్కారానికి అవకాశం ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ వార్డు కౌన్సి లర్‌గా ప్రస్తుత మునిసిపల్ చైర్మెన్ మాచునూరు చంద్ర ఉన్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ ఎస్.ఐ.రాజ రాజేశ్వర్‌రెడ్డి అక్కడకు చేరుకుని వార్డు మహిళలతో మాట్లాడి బైటాయించిన మహిళలకు నచ్చజేప్పి,మునిసిపల్ అదికారులకు ఫోను చేయగా అక్కడకు చేరుకున్న ఎఇ,కిరీటి ప్రస్తుతానికి రెండు ట్యాంకర్లుతో నీటిని తెప్పిస్తానని,రెండు, మూడు రోజులల్లో పైఅధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాననడంతో మహిళలు శాంతించారు.

## పంచాయతీరాజ్ అసోసియేషన్ జిల్లా కౌన్సిలర్‌గా శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

పంచాయతీరాజ్ అసోసియేషన్ జిల్లా కౌన్సిలర్‌గా శ్రీనివాసులను శుక్రవారం పంచాయతీరాజ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లంకమల్లేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి శ్రీని వాసులును డిక్లరేషన్ పత్రాన్ని అంద జేశారు. ఎన్నికల అధికారి ఎంపీడీవో వెంకట రామిరెడ్డి, ఏవో గురుప్రసాద్‌లు డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఏకగ్రీవంగా ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు లంకమల్లేశ్వర్‌రెడ్డికి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## చెన్నూరు వాసి నరసింహారెడ్డికి రాష్ట్రపతి ద్వారా మెడల్

చెన్నూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ భద్రతను పరిరక్షిం చడంలో చేసిన సేవలకు గాను వైఎస్ర్ కడపజిల్లా చెన్నూరు మండలం బుడ్డాయిపల్లె. టి. ఎం నరసింహ రెడ్డి కమాండెంట్ బిఎస్ఎఫ్‌కు భారత రాష్ట్రపతి దావ్‌రా ప్రతిష్టా త్మక ప్రెసి డెంట్ పోలీస్ మెడల్‌ను ప్రదానం చేశారు. అతను ఎస్.వి. విశ్వ విద్యాలయం నుండి ఎంఎస్ సిపోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత డైరెక్ట్ ఎంట్రీ గెజిటెడ్ ఆఫీసర్‌గా 1993 సంవత్సరంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌లో చేరాడు రెగ్యులర్ పదోన్నతులు పొందాడు ప్రస్తుతం సెంటర్ ఫర్ ఎలక్ట్రానిక్ డిజిటల్ కమ్యూ నికేషన్, బెంగళూరు లో కమాండెంట్ (శిక్షణ)గా పనిచేస్తున్నాడు. నరసింహ రెడ్డి జమ్మూ కాశ్మీర్ మిలి టెన్సీ, ఈశాన్య తిరుగుబాటు, ఒడిషాలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు అనేక ఇతర అంతర్గత భద్రతా విధులతో పాటు ఇండో-బంగ్లాదేశ్ ఇండో-పాక్ సరి హద్దుల్లోని దేశంలోని అన్ని ప్రాంతాలలో పనిచేశారు. అతను ఎలైట్ నేషనల్ సెక్యూ రిటీ గార్డ్‌లో స్క్వాడ్రన్ కమాండర్‌గా కూడా పనిచేశాడు. అదనంగా, అతను బిఎస్ఎప్ ప్రధాన కార్యాలయంలో కమాండెంట్ ఆర్డినెన్స్‌గా పనిచేశాడు. అతని సేవలను, డిజిబిఎస్ఎప్ ప్రభుత్వం విస్తృతంగా ప్రశంసించింది గుర్తించింది. నరసింహ రెడ్డి మాట్లా డుతూ, నిరాడంబరమైన వ్యవసాయ కమ్యూనిటీ నుండి వచ్చిన తన తల్లి దండ్రులకు తన విజయాలు కారణమని చెప్పాడు. చెన్నూరు బుడ్డాయపల్లికి చెం దిన ఆయన తన గ్రామానికే కాకుండా వైఎస్ఆర్ జిల్లాకు, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం.

## ఆది నుంచి అనిత దీప్తి

రైల్వేకోడూరు,అర్బన్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియాజక వర్గంలో ఆది నుంచి తెలుగుదేశం పార్టీ వైపున దుద్యాల అనిత దీప్తి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గత ఎన్నికల్లో పంతగాని నరసింహ ప్రసాద్‌కు తెలుగుదేశం అధిష్టానం నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆదేశాల మేరకు టికెట్ కేటయించడం జరిగింది. అయితే ఆ అభ్యర్థి ఓటమి పాలు కావడంతో అప్పటినుంచి ప్రజలతో మమేకమై ఉండాలని నరసింహ ప్రసాద్‌కు ఇంచార్జి విశ్వనాథ నాయుడు ఆదేశించినట్టు తెలిసింది. ఆయన ఆదేశాలను ఈయన తిరస్కరించడంతో వీరిమధ్య బాగా విభేదాలు చోటు చేసుకోవడమే కాకుండా గ్యాప్ వచ్చింది. సుమారు మూడు సంవత్సరాల నుంచి అనిత దీప్తిని కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిగా బరిలో దించేందుకు ఆమెను తీసుకొచ్చినట్లు తెలుస్తుంది.దినికోసం ఆమె చేస్తున్న ఉద్యోగాన్ని కూడా వదిలేసి, రాజీనామా చేసి, టిడిపి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ, అభ్యర్థిత్వాన్ని ఆశిస్తుంది. ఆమె పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు కూడా అధిష్ఠానం నాయకులైన చంద్రబాబు, లోకేష్ దృష్టిలో కూడా పడ్డట్లు తెలిసింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పార్టీ టికెట్టును ఆశించేందుకు ఆశావహులు అధికంగానే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ, రంగంలోకి దిగుతున్నప్పటికీ అనిత దీప్తి మాత్రం ఆది నుంచే తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన బాదుడే బాదుడు, ఇంటింటికి కార్యక్రమం, భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొంటూ నియోజకవర్గంలోని ప్రజల మన్ననలను పొందు తుంది. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, మాజీ శాప్ డైరెక్టర్ దుద్యాల జయచంద్ర, వార్డ్ మెంబర్ మణియాదవ్, మద్దిన గిరి నాయుడు దారవునేని వెంకట రమణ నాయుడు, ఏసోబు చౌదరి, గోపి, శివ, మావిళ్ళ రామయ్య, ఈశ్వర్ యాదవ్, సంతోష్ పాల్గొన్నారు.

## బాడీబిల్డర్ టైగర్ షంషురుద్దీన్ శిక్షణ అద్భుతం

### – న్యూ ఆంధ్ర బాడీబిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త




మంచికి మారుపేరు బాడీ బిల్డర్ టైగర్ మిస్టర్ ఆంధ్ర షంషురుద్దీన్ అని న్యూ బాడీ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తారక్ అలీ, జనరల్ సెక్రటరీ, ఇనాయ్‌తుల్లా అన్నారు. గురువారం కడప నగరంలోని గోకుల్ సర్కిల్ సమీపంలో ఉన్న చాంపియన్ జిమ్ కార్యాలయంలో కడప న్యూబాడీ బిల్డర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాస్టర్ షంషురుద్దీన్ కడప జిల్లాలో ఎంతో మందికి శిక్షణ ఇచ్చి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని కొనియాడారు. మార్చి 10న కడప లో కాంపిటీషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిస్టర్ ఆంధ్ర షంషురుద్దీన్ కుమారుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ అన్సర్ అలలీ, ట్రెజరర్ ఇంతియాజ్‌ఖాన్, జాయింట్ సెక్రటరీ ముక్తియార్, మాస్టర్ షంషురుద్దీన్ శిష్యులు ఖాజా, హర్షద్, నాగార్జున, ఇంతియాజ్ ఖాన్, అహ్మద్, కరీ ముల్లా, నూర్‌బాషా పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై వీధినాటక రూపంలో అవగాహన



మైదుకూరు ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :

మైదుకూరు ప్రభు త్వ డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్,పి. నారా యణరెడ్డి అధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జాల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యం లో కళాకారుల ద్వార హెచ్.ఐ.వి లేదా ఎయిడ్స్ పై వీధినాటక రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి లేదా ఎయిడ్స్ గురించి తెలియ జేస్తూ హెచ్.ఐ.వి 4రకాలుగా వస్తుందన్నారు. సుర క్షితం కాని లైంగిక సంబంధాలు, కలుసిత సూదులు సిరంజీల ద్వారా, కలుసిత రక్త మార్పిడి ద్వార, హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి సంక్రమిస్తుందని తెలియ జేశారు. హెచ్.ఐ.వి వచినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు హెచ్.ఐ.వి ఉన్న గర్బిణీల గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ ప్రసాద్,ల్యాబ్ టెక్నిషియన్ గంగాధర్,బాషా అయ్యావారు రెడ్డి, పి.వి.కృష్ణారెడ్డి, జంతుశాస్ర అధ్యాపకులు డాక్టరు నరసింహారావు ఇతర అధ్యాపక బృందం పాల్గోన్నారు.

## దూదేకుల సంఘం అధ్యక్షునిగా మునెయ్య

మైదుకూరు పిబ్రవరి 23, ప్రభాత వార్త

మైదుకూరు పట్టణం బైపాసు రోడ్డులో మాబు హుశేన్ మినీ పంక్షన్ హాల్‌లో మైదుకూరు నియోజకవర్గ దూదేకుల సంఘం సభ్యులు సమావేశం నిర్వహిం చారు. అనంతరం కమీటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమీటీ సభ్యులు అధ్యక్షుడుగా ప్రొద్దుటూరు మునెయ్యను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆరు మందిని, కార్యవర్గ సభ్యులుగా 12మందిని ఎన్నుకున్నారు. త్వరలో రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కమీటీ సభ్యులు తెలిపారు.

## 29న లక్కిరెడ్డిపల్లె బస్టాండు గేట్ వేలం పాట

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె బస్టాండు గేటు వేలం మరియు షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటను నిర్వహించనున్నట్లు పంచాయతీ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈనెల 29న ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

కడిమి నారాయణమ్మ తండ్రి నరసింహులు, బాలాజీనగర్ (గ్రా), చిట్వేలి (మం), అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్, పాసుపోర్టు నెం.L5935652 పాసుపోర్టు పోయినది. దొరికినవారు 8897098660 కు ఇవ్వగలరు.

## ఆర్‌టీఈ యాక్ట్ ద్వారా ప్రైవేటు స్కూల్స్‌లో ప్రవేశం

**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ సమగ్ర శిక్ష విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 2024-25 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో చేర్పించడానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయులు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్‌టీఈ యాక్ట్ ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 25% ఉచిత విద్య కోసం 1వ తరగతి ప్రదేశానికి తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అర్హులైన వారు ఈనెల 23 నుంచి మార్చి 14లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నంబరు 18004258599కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం

**నాల్గవవిడత ఆసరా చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి**

**పెద్దమండ్యం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**



ప్రజలసంక్షేమమే ముఖ్యమంత్రిధేయమని తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. శుక్రవారం నాల్గవవిడత మహిళలకు ఆసరా చెక్కులను, వాలంటీర్లసేవలకు పురస్కారాలను అందించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలంలోని 616గ్రూపులకు,5.3కోట్లచెక్కును అందించారు.మరిన్నిసంక్షేమ పథకాలురావాలంటే మళ్ళీజగన్‌ను సిఎం చేయాలన్నారు.కలిచెర్లనివాసి కోయిట్‌లో మృతిచెందిన కుటుంబానికి 5లక్షలవిరాళం ప్రకటించి వారిపిల్లలకు హాస్టల్‌వసతికల్పించి చదివిస్తా మనిఎమ్మెల్యే అన్నారు. ముఖ్యఅతిథిగా సింగిల్‌విండో అద్యక్షులు కడప సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూఇన్ని సంక్షేమపథకాలు అందించినముఖ్య మంత్రినినాజీవితంలో చూడలేదని, ఆయన మేధస్సులో ఇన్నిఆలోచనలు రావడం చాలాగొప్పవిషయం అన్నారు.మళ్ళీ అవకాశం ఇస్తేఇంకాచాల సంక్షేమ పథకాలను అమలుచేస్తారన్నారు. ఎంపిపి పూర్ణచంద్రికమాట్లాడుతూ జగన్‌నుఎదిరించలేక అన్నీపార్టీలు కుమ్మక్కైవచ్చినా వైసీపిగెలుపును ఆపలేరన్నారు.అక్కచెల్లెలకు మంచిజరిగివుంటేనే మళ్ళీజగన్‌కు ఓటువేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోజడ్పీటీసీపీరమ్మ,మాజిజడ్పీటీ సిరమేష్‌సర్పంచులు,భాషా,విశ్వనాథ,బయ్యారెడ్డి,తిరుపాలు,కంటివిశ్వనాథరెడ్డి,వైస్‌ఎంపిపిచంద్రారెడ్డి,ఎంపిటీసిలుగుర్రంచంద్ర,రవితేజ,జయరాం కోఆప్షన్ ఖాదర్‌వల్లి, మాజి సర్పంచులు చాంద్‌బాషా, సాంబశివారెడ్డి విజయ్‌కుమార్‌స్వామి, నజీర్, యువనాయకులు షబ్బీర్,అలి,రెడ్డీఖాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రులపై చర్యలు తీసుకోకుంటే ఆందోళనలే

**బివైఎస్ అధ్యక్షులు పునిత్**

**మదనపల్లె, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



పట్టణంలో నియమ నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేయగా నాలుగు రోజుల క్రితం జిల్లా నోడల్ అధికారి ఉష్రీ, డిప్యూటిడిఎంఅండ్‌హెచ్‌ఓ శిరోమణి తూతూమంత్రంగా విచారణ చేపట్టి వెళ్ళడం జరిగిందన్నారు. గతంలో ఫిర్యాదు చేసినపుడు వారు బివైఎస్, పాత్రికేయుల సమక్షంలో తనిఖీలు చేయగా నిబంధనలకు విరుద్దంగా ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు తేటతెల్లమైందన్నారు. వీటిపై చర్యలు తీసుకొంటామని చెప్పడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు అక్రమాల ఆసుపత్రులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకుండిపోయారన్నారు. ప్రజల ఆరోగ్యాలతో ఆడుకొంటున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోకుంటే అధికారులపై లోకాయుక్తకు ఫిర్యాదు చేసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, సుధాకర్, హరీష్, నవీన్ పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలకు న్యాక్ అక్రిడేషన్‌లో ఏగ్రేడ్

**మదనపల్లె, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ అక్రిడేషన్‌లో ఏప్లెస్‌గ్రేడ్ వచ్చింది. కళాశాలలో ఇటీవల న్యాక్ బృందం పర్యటించి ప్లేస్‌మెంటు సెల్, యోగాసెంటర్, కేరీర్ కౌన్సిలింగ్ సెంటర్, యాంటీర్యాగింగ్‌సెల్, లైబ్రరీ, స్పోర్ట్స్, జిమ్ సెంటర్, కళాశాల మెస్, హాస్టల్స్‌ను సందర్శించారు. కళాశాలలో తరగతి గదులను, ల్యాబరేటీలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషించి సంతృప్తి చెందారు. రికార్డులను పరిశీలించి విద్యార్థుల అభ్యున్నతి కోసం కళాశాల యాజమాన్యం శ్రమిస్తోందని సంతృప్తి చెందారు. కళాశాలలో ఉన్న అధునాతన సౌకర్యాల పట్ల నేషనల్ అసెస్‌మెంటు అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ వారిచే కళాశాలకు ఏప్లెస్‌గ్రేడ్ ప్రధానం చేసిందని ఛైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎన్.నాగమల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబులు అభినందించారు.

## వన్‌డిపో మేనేజర్‌ను అభినందించిన ఛైర్మెన్, ఎండి

**మదనపల్లె, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో అన్ని విధాల ముందుంజులో ఉండడం పట్ల రాష్ట్ర ఆర్టీసి ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి, ఎండి సిహెచ్ ద్వారక తిరుమలరావులు ఆర్టీసి వన్‌డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రసంశాపత్రం అందజేశారు. ఆర్టీసి వన్‌డిపో రీజన్‌లోనే లాభాల్లో ఉండడం, గ్యారేజ్ నిర్వహణ, ఉద్యోగుల పనితీరు మెరుగ్గా ఉండడం పట్ల ఆయనను వారు అభినందించారు. వారితో పాటు ఈడి గిడుగు వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ రాజారెడ్డిలు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**కురబలకోట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



ఎన్‌సిసి విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఏపి తెలంగాణ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వీఎం. రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మిట్స్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులతో ధైర్య సాహసాలు క్రమశిక్షణ, లౌకిక దృక్పదం, సాహసం, క్రీడాస్పూర్తి, నిస్వార్థసేవ, భావాలు పెంపొందించుకోవడంలో ఎన్‌సిసి దోహదపడుతుందని తెలిపారు. ఎన్‌సిసి విద్యార్థులు సైన్యంలో చేరేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్లచే ఆయన గౌరవ వందనం స్వీకరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఎన్‌సిసి అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దకురప్పల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

**రామసముద్రం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

మండలంలోని పెద్దకురప్పల్లె సచివాయలంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డప్పనాయుడు మాట్లాడుతూ పేదవాడికి కార్పోరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం జననన్న సురక్ష ఓ అవకాశమని తెలిపారు. అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె సీటును చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇస్తాం

**దాసరిపల్లె జయచంద్రారెడ్డి**

**కురబలకోట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



జరగనున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది టిడిపి అధినేత చంద్రబాబుకు గిఫ్ట్‌గా బహుకరిస్తామని తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి దాసరపల్లె జయచంద్రారెడ్డి ధీమా వ్యక్త పరిచారు. ఆయనకు టిడిపి అధిష్టానంన అభ్యర్థిగా ప్రకటించడంతో శుక్రవారం కురబలకోట మండలం అంగళ్ళులో అనుచరులు, కార్యకర్తలతో కలసి ప్రదర్శనగా వెళ్ళారు. కార్యకర్తలు బస్టాండులో బాణసంచాపేల్చి సంబరాలు నిర్వహించారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుస్తామని చెప్పారు. ఆయన వెంట అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆసరా మహిళలకు కొండంత భరోసా

**నియోజవకర్గ ఇన్‌చార్జ్ నిస్సార్**

**రామసముద్రం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ ఆసరా చెక్కులను మహిళలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ద్వాక్రా గ్రూపులో ఉన్న అక్కచెల్లమ్మలకు లబ్దిదారులకు 886గ్రూపులకు రూ.6,85,9న2,183లు చెక్‌ను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటక కట్టుబడి ప్రతిసంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, రాష్ట్రంలోని మహిళలకు పెద్దపీటవేసి మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో ఆసరా చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో వాలంటీర్లు కీలకపాత్ర

**రామసముద్రం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ సచివాయల వాలంటీర్లకు వందన అవార్డు ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమల్లో వాలంటీర్లు పాత్ర ప్రధానమైందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో లబ్దిదారులకు చేరవేస్తూ నిరంతరం సేవచేస్తున్న వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మీ కష్టాలను ఎప్పటికి మరువలేరని కరోనాసమయంలో ఇంటింటికి తిరిగి క్షేమాలు అడిగిన ఘనత వాలంటీర్లకే దక్కుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓవరం

**జిల్లా పరిశీలకులు డాక్టర్ ఉషశ్రీ**

**పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష సేవకుల్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనం సొంతం చేసుకోవాలని జిల్లా జగనన్న ఆరోగ్యసేవలు, జిల్లా టీకాల నిర్వహణ అధికారి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముదుపులవేములలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డాక్టర్ పర్యవేక్షించి సిబ్బంది నమోదు చేస్తున్న ఆన్‌లైన్‌లో ఆరోగ్యసేవల్ని తనిఖీచేసి సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపాటి ఆరోగ్యసమస్యలతో ఉన్న 406 మందికి చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు శివయ్య, ఆనందమోహన్, చంద్రశేఖర్, రమేష్‌బాబులచే ఆరోగ్యసేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభ్యసనాభివద్దిని పరిశీలించిన రాష్ట్ర బందం

**పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



లర్నింగ్ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యాశాఖ రాష్ట్ర పరిశీలక బందం డాక్టర్ రామకష్ణ నేతత్వంలో బందం సభ్యులు రాజేంద్రప్రసాద్ (గణితం), జీ.సి.నాగప్ప( తెలుగు) డి.బాబాసాహెబ్(సోషియల్), పరిశీలకులు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీచేశారు. వీరు 6,7,8వ తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు విద్యార్థుల కనీస పఠనా సామర్థ్యం ఉపాధ్యాయుల బోధనా అంశాలు బాషా నైపుణ్యం రికార్డలను పరిశీలించారు.పరిశీలన అనంతరం రాష్ట్ర పరిశీలకు డాక్టర్ రామకష్ణ పాఠశాల బోధన సిబ్బంది సమావేశంలో మాట్లాడుతూతమ పరిశీలనతో విద్యార్థులు అభ్యసన సామర్థ్యం చురుకుదనం సంతప్తికరంగా ఉందని కితాబిచ్చారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులకు సహ పాఠ్యాంశాలైన పచ్చదనం, పరిశుభ్రత, డ్రాయింగ్ పెయింటింగ్, చేతివ్రాత తదితర అంశాలలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. బోధనా సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశరు. పాఠశాల సిబ్బంది ఆద్వర్యంలో రాష్ట్ర పరిశీలక బందానికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. పై కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నటరాజ, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి ఎంఈఓ-2 పద్మావతమ్మ, సీఆర్‌పీ మురళీధర్‌రాజు, పాఠశాల బోధన సిబ్బంది, శిరీష, దేవి, మునివెంకటరామయ్య, లీలావతి, మొహిద్దీన్‌బాష, రమణారెడ్డి, షరీఫ్ ఉన్నీసా, సురేష్‌రెడ్డి, జనార్ధనరెడ్డి, మురళీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దుద్దు రామకష్ణ మాదిగ నియామకం

**పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



మహాజననేత ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ నాయకత్వంలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఉద్యమంలో గ్రామ మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించి ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్‌గా , ఇన్‌చార్జిగాను సమర్థవంతంగా నీతిగా నిజాయితీగా చిత్తశుద్దితో ఎమ్మార్పీయస్ ఉద్యమంలో సేవలు అందించినందుకుగాను ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అద్యక్షులు మందకష్ణ మాదిగ దుద్దు రామకష్ణ మాదిగను ఎమ్మార్పీయస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రకటించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని కేవీ.పల్లె మండలం తువ్వపల్లె గ్రామంకు చెందిన రామకష్ణ అత్యంత పేదరికం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా సేవలు, ఎమ్మార్పీయస్ ఉద్యమానికి ఆకర్షితుడైన లెక్చరర్ వత్తి మానుకుని మందకష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీయస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నుకోవడం మరింత బాధ్యతను పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, రెడ్డెప్ప, విశ్వనాథ, వెంకటాచలపతి, విజయభాస్కర్, శ్రీరాములు, వీరాంజనేయులు, చరణ్‌కుమార్, భాస్కర, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## 25న పీలేరులో బ్యాడ్మింటన్ టోర్నమెంటు పోటీలు

**పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



25న ఆదివారం పురుషుల విభాగంలో బ్యాడ్మింటన్ టోర్నమెంటు పోటీలు నిర్వహిస్తున్నట్లు పీలేరు ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ టీం తరఫున ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ రామమోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని తిరుపతిరోడ్డులోని రెడ్డి అండ్‌రెడ్డి కాలనీలోని వీఎస్ఎన్ స్మార్ట్స్ కిడ్సు స్కూలు ఎదురుగా ఉన్న ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే టోర్నమెంటులో పాల్గొనడానికి అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి ఆసక్తిగల బ్యాడ్మింటన్ క్రీడాకారులును ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ రామమోహన్‌రెడ్డి అన్నారు. పోటీలలో పాల్గొనే వారికి మధ్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు బహుమతితో పాటు అదనంగా ట్రోఫీ కూడా బహుకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతి రూ.7వేలు, తతీయ బహుమతి రూ.5వేలు, చతుర్థ బహుమతి రూ.3వేలు ఉంటాయన్నారు. ఈటోర్నమెంటులో పాల్గొనదలచిన క్రీడాకారులు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి తమ పేర్లను ఈనెల 24వ తేదీలోగా సెల్‌నెంబర్లు 9849635610, 9652685836లకు కాల్ చేసి నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## మండల అభివద్దికి ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలి

**మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కంభం సతీష్‌కుమార్‌రెడ్డి**

**పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం, మండల అభివద్ది కోసం, ప్రతిఒక్క ప్రజా ప్రతినిధి, అధికారి కషిచేయాలని పీలేరు మండల ప్రజా ప్రతినిధి, అధికారి కషిచేయాలని పీలేరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కంభం సతీష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు నుంచి అందిన పలు సామాజిక సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంఉ వారికి ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కషిచేయాలని తెలియజేశారు. ఈసమావేశంలో జడ్పీటీసీ ఏటి రత్నశేఖర్‌రెడ్డి,ఎంపీడీఓ ఉపేంద్ర, ఈఓఆర్డీ గఫూర్, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఎంపీటీసీలు, సర్పంచిలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రయివేటు పాఠశాలలో ఉచిత ప్రవేశం

**కేవి.పల్లె, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



మండలంలోని గర్నిమిట్ట నందు గల శ్రీపార్థ ప్రైమరీ ప్రయివేటు స్కూలు నందు 1వ తరగతిలో 25 శాతం సీట్లుకు విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1) సి కింద ఉచిత అడ్మిషన్ పొందవచ్చునని కేవి.పల్ల ఎంఈఓ రెడ్డిబాష, సుబ్రమణ్యంరెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. 5సంవత్సరాలు నిండి ఉండి జీవో నెంబరు 63 ప్రకారం ఆరు అంచెల నిర్ధారణ ద్వారా దవీకరించబడిన విద్యార్థులు 1వ తరగతికి మాత్రమే 2024-25 విద్యాసంవత్సరానికి దరఖాస్తులు వెబ్‌సైట్స్‌లో దరకాస్తులు చేసుకోవాలని లేదా సమీప గ్రామ సచివాలయంలో గానీ మార్చి 14లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## పీలేరు నియోజకవర్గంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన నాయకులు చేరిక

**పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



పీలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున యువత ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి కలప రవి, మండల అధ్యక్షులు మోహన్‌కష్ణ, ఉపాధ్యక్షులు గురుమోహన్,కార్యదర్శి గజేంద్ర, నవీన్, హరీష్, రాజేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరటం జరిగింది. జనసేన పీలేరు మండల అధ్యక్షులు మోహన్‌కష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీలో యువతకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ ఎప్పుడు సామాన్య ప్రజలకు అందుబాటు లో ఉంటుందని యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు ఏర్పడాలంటే జనసేన పార్టీ తెదేపా ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడితే మాత్రమే మేలు జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారు జనసేన ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి కలప రవి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తామని తెలియజేశారు. ముందు పార్టీని మరింత విస్తరిస్తూ పీలేరు నియోజకవర్గంని 2029కి జనసేన కంచుకోటగా మార్చేలా కషిచేస్తామన్నారు. ఈసందర్భంగా లోకనాథ్, నరసింహులు, నరేష్ తదితరులు జనసేనలో చేరడం జరిగిందని తెలిపారు.

## మెగా డిఎస్సీ విడుదల చేయాలని పోరాడితే అక్రమ అరెస్టులా

**రాయచోటి, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ పిసిసి ఛీఫ్ షర్మిలారెడ్డికి విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని డిసిసి అధ్యక్షుడు షేక్. అల్లాబకష్ అన్నారు. దగా డిఎస్సీ వద్దు మెగా డిఎస్సీ విడుదల చేయాలని కోరుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం కాంగ్రెస్ నాయకులు పోరాడుతుంటే అక్కడిక్కడే అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన రాజకీయ పార్టీలు త్వరలో భూస్థాపితమవుతాయని ఆయన జోష్యం చెప్పారు. శుక్రవారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేంద్రం అనంతపురంలోని జూనియర్ కళాశాలలో జరుగు న్యాయ నిర్మాణ సభను జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, కాంగ్రెస్ ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ భహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు ముఖ్య అతిథులుగా ప్రత్యేక హోనితులుగా సిడబ్ల్యూసి గౌరవ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం హారవుతారని చెప్పారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలిఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్బార్‌బాష, జిల్లా జనరల్ సెక్రెటరీ పటాన్, మహమ్మద్‌అలి ఖాన్, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు అమీర్‌బాష, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, పట్టణ అధ్యక్షుడు ఖాదంఖాన్, మండల అధ్యక్షులు జాఫర్, నూరుల్లా, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

**- జేసీబీ డ్రైవర్ నిర్లక్ష్యంతో కూలిన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్తు స్తంబాలు**

**కడప క్రైం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**



కడప నగరంలోని ముత్తరాసుపల్లెలో కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి జేసీబీ డ్రైవరు నిర్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్తు స్తంభాలు ఒక్క సారిగా కూలిపోయాయి. ఈ ప్రమాదంలో విద్యుత్తు స్తంభాలు ఒక్క సారిగా ఇళ్లపైకి కూలిపోవడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. స్థానికంగా ఆ సమయంలో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్తు సరఫరా ఉంటే తీవ్ర స్థాయిలో ప్రమాదం జరిగేది. స్థానిక ప్రజల సమాచారంతో విద్యుత్తు అధికారులు, చిన్నచౌకు పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి చక్కపరిచేందుకు అధికారులు తమ వంతు కృషి చేశారు. ప్రమాదం తప్పడంతో స్థానిక ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## జనసేనను బలపరిచేందుకు కృషి చేస్తాం

**బద్వేలు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తమవంతు చేయూతనందిస్తామని ముస్లిం జనసైన్యం (ఎంజేఎస్) సంస్థ వారు పేర్కొన్నారు. కడపకు చెందిన ఈ సంస్థ వారు శుక్రవారం బద్వేలు నియోజకవర్గ జనసేన కో ఆర్డినేటర్ బసివి రమేష్, ఆ పార్టీ సీనియర్ నాయకులు మురళి క్రిష్ణను కలిశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు అందరికి తెలియపరిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఇందుకోసం ముస్లిం సమాజాన్ని జనసేన పార్టీతో నడిచేలా చూసి పార్టీ అభ్యున్నతికి తమవంతు తోడ్పాటునందిస్తామన్నారు. జిల్లాలోని అన్ని స్థానాలలో జనసేన గెలుపే ద్యేయంగా చూస్తామన్నారు.

## 5వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ

**జమ్మలమడుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సంజామలల మోటులో తెదేపా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పేద మధ్య తరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకుండా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని అన్ని రకాల ప్రజల ఇబ్బందులు తొలగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, బాల పుల్లారెడ్డి బ్రదర్స్, జగదీష్, నాగార్జున, రామ్‌మోహన్, మంత్రి శీను, మునీశ్వర్‌రెడ్డి, గురుకుమార్, పవన్, వెంకటరమణ, కృష్ణ, సురేష్, బాలకృష్ణ, అనంత నాయుడు, రామయ్య, శ్రీను, శివకృష్ణ, మునిస్వామి, కృష్ణారెడ్డి, రఫీ, నవీన్ రాయల్, చిన్న పుల్లయ్య, నరేంద్ర, నల్లప్ప, నరసింహులు, రామకృష్ణ, గురుశేఖర్, కుళాయిరెడ్డి, మహేష్ రాయల్, రుషి కుమార్, బాలాజీ, వెంకట కృష్ణయ్య, చౌరెడ్డి, బెల్లాల శ్రీను, వెంకటరమణ, రవి, నాగరాజు, ఓబులేసు, వెంకటేష్, భాగ్యమ్మ, జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కోర్ కమిటీ సభ్యుడిగా ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి

**ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్‌సీపీ గల్ఫ్ కోర్ కమిటీ సభ్యుడిగా రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం, తిమ్మాయపాలెంకు చెందిన నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈయన కువైట్ కమిటీ సలహా దారులుగా పని చేశారు. తనకు పదవి ఇవ్వడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేస్తానన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి రూ.25వేలు ఆర్థిక సాయం

**- ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్**

**ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



చిన్నఓరంపాడు గ్రామంలో దివగుపల్లిలో కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న రేకులకుంట రమణయ్యకు రూ.25వేలు ఆర్థిక సాయాన్ని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపా నందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి అందజేశారు.కార్యక్రమం లో చిన్నఓరంపాడు సర్పంచ్ తనయుడు పెంచలయ్య, అయ్యలరాజుపల్లి యువ నాయకులు చింతు రాజారెడ్డి, వంకన శివారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రేకులకుంట నంసింహ, నారపరెడ్డి రాజారెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్ తిరుపాల్ కృష్ణయ్య, నారాయణ, శ్రీనివాసులు, తౌసిఫ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడే వారిని టీడీపీ గుర్తిస్తుంది

**వేంపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**



కష్టకాలంలో టీడీపీకి తోడు ఉండి సహకారం అందిస్తున్న ప్రతి కార్యకర్తను టీడీపీ గుర్తిస్తుందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గాంధీరోడ్డు, అమ్మవారిశాల వీధి, మెయిన్‌బజార్, శివాలయం వీధి, తదితర ప్రాంతాల్లో ఆయన బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ, బీటెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో సతీమణి లతా రెడ్డితో కలిసి బీటెక్ రవి పాల్గొన్నారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఆయన వేంపల్లె పట్టణంలో ఇంటింటికి వెళ్లి తిరుగుతూ ప్రచారం చేశారు.కార్యక్రమంలో మండల కన్వీనరు మునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు రమేష్, వక్ఫ్‌బోర్డు మాజీ సభ్యుడు నిమ్మకాయల దర్బార్, గండి దేవస్థాన మాజీ చైర్మన్ రమణ, టీడీపీ నాయకులు డి.వి.సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, మహమ్మద్, రెడ్డికిషోర్, చంటి, ధర్మ, జబీవుల్లా, బిడాలమిట్ట మస్తాన్, షరీఫ్, బాబు ఉన్నారు.

## ఆస్తి కోసం వేధింపులపై మహిళ ఆత్మహత్యాయత్నం

**చిన్నమండెం, ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):**



ఆస్తి కోసం వేధింపులు తాళలేక షకీలా అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్‌బాబు కథనం మేరకు.. చాకిబండ గ్రామానికి చెందిన అమీర్‌బాషా రెండో భార్య షకీలాకు కొంత మేర ఆస్తి కలదు. కానీ అమీర్‌బాషా మొదటి భార్య కుమారుడు మహమ్మద్‌యాసిర్ తన స్నేహితులతో కలిసి తరచూ షకీలాను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో ఆమెను రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## లక్కిరెడ్డిపల్లె సమితి అధ్యక్షులుగా మదన్‌కుమార్

**గాలివీడు, ఫిబ్రవరి 23(ప్రభాతవార్త):**



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లక్కిరెడ్డిపల్లె సమితి అధ్యక్షులుగా గాలివీడుకు చెందిన మదన్ కుమార్‌ను ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సులోచన, జనరల్ సెక్రటరీగా గురుప్రసాద్, జాయింట్ సెక్రటరీగా మణికంత, ట్రెజరర్‌గా శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్‌గా శ్రీనివాసులు, శోభారాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికలను లక్కిరెడ్డిపల్లె ఎంపీడీఓ ఎన్నికల అధికారిగా నిర్వహించారు.

## శ్రీ వాసవి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంటులో...

# కన్నుల పండగగా శ్రీనివాసుని కళ్యాణం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు





బద్వేలు రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : 20,21,22

బద్వేలు పట్టణంలోని శ్రీ వాసవి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంటులో శుక్రవారం శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. ప్రత్యేక బ్యాండు మేళ తాళాల మధ్య వైభవోపేతంగా అపార్ట్‌మెంటు అధ్యక్షులు పీవిఎన్.ప్రసాద్, సెక్రటరీ తుమ్మలపెంట సురేష్‌బాబు, ట్రెజరర్ దొంతంశెట్టి కిశోర్ కుమార్, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్,ఎస్‌వి.సుబ్బారావు, మురళి, చింతకుంట క్రిష్ణమూర్తితో పాటు పలువురు అపార్ట్‌మెంటు వాసుల ఆధ్వర్యంలో శ్రీనివాసుని కళ్యాణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గడపగడపకు గోవుగోవింద గీత లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో నిర్వహిస్తున్న జన జాగరణ కార్యక్రమంలో భాగంగా 34వ రోజు బద్వేలు పట్టణంలోని వేదపండితులు శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్యులు మరియు శ్రీవారి మహా పాదయాత్రలో భాగంగా ప్రముఖ నాగమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 33వ సారి శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చెన్నంపల్లె వద్దనుంచి విశ్వశాంతికై తిరుమల పాదయాత్ర చేపట్టిన పలువురు పాదయాత్రగా అపార్ట్‌మెంటు వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడినుంచి నెల్లూరుకు చేరుకోనున్నట్లు వారు తెలిపారు. వాసవి అపార్ట్‌మెంటులో శ్రీమాన్‌గట్టు అరుంధతి రంగాచార్యుల స్వాముల వారికి తుమ్మలపెంట సురేష్‌బాబు సతీమణి జయప్రదా దేవి కుటుంబ సభ్యులు వారి స్వగృహానికి ఆహ్వానించి పాదపూజ కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం అక్కడినుంచి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. స్వామి వారి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామివారికి సీనియర్ న్యాయవాది, అపార్ట్‌మెంటు అధ్యక్షులు పీవీఎన్. ప్రసాద్, సతీమణి రమాదేవి పత్తి నాగేంద్ర ప్రసాద్ సతీమణి హేమలత కుటుంబ సభ్యుల చేతల మీదుగా ముత్యాల తలంబ్రాలను అందజేశారు. స్వామివారు భక్తులకు దొంతంశెట్టి కిశోర్‌కుమార్ ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్యులు మాట్లాడుతూ విశ్వశాంతికై తిరుమల పాదయాత్రను జనవరి 21వ తేదిన హైదరాబాదు శ్రీ విజయలక్ష్మిదేవి దేవాలయం నుంచి కాలినడకగా తిరుమల ప్రయాణం లక్ష్యసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడపగడపకు గోవు గోవిందుడు గీత అను నినాదంతో శ్రీవారి మహా పాదయాత్ర ను నిర్వహించి మార్చి 6వ తేదిన కలియుగ వైకుంఠదేవుడు శ్రీవారిని దర్శించుకోనున్నట్లు వారు తెలిపారు. ప్రతి గడపకు భగవద్గీతను అందిస్తూ సనాతన పంచాంగాన్ని వివరించి ప్రతిరోజూ స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం చేసినా, మనస్ఫూర్తిగా విన్నా ఎంతో శుభ ఫలితాలు సిద్ధిస్తాయన్నారు. స్వామివారి కళ్యాణంచేపడుతూ స్వామివారి కళ్యాణ మహోత్సవ విశిష్టతను తెలియజేస్తూ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు 15 కి.మీ. పాదయాత్ర చేస్తూ ప్రతిరోజూ శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహించేలా ముందుకు పోవడం జరిగిందన్నారు. అనంతరం పలువురు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. బద్వేలు ప్రాంత ప్రజలు తమకు అన్ని విధాలా సహకరించడం సంతోసకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, వనితాక్లబ్ అధ్యక్షురాలు జ్యోతిర్మయి, వాసవిక్లబ్ అధ్యక్షులు భార్గవ్, గొంట్ల సత్యం, వనితాక్లబ్ మాజీ అధ్యక్షురాలు రమాదేవి, హేమలత చాటకొండు వెంకట సుబ్బయ్య, ముచ్చర్ల సత్యనారాయణ, జొన్నలగడ్డ సుధాకర్, శివ, బెస్తవేముల సుబ్బారావు, రాబయ్య,చిన్ని శ్రీనివాసులు, డాక్టర్ పవిత్ర, వల్లంకొండు సత్యనారాయణ, సురేష్‌బాబు, పెసల సుబ్రమణ్యం , మాజీ మహిళా మండలి అధ్యక్షురాలు ధనమ్మ, వల్లంకొండు ధనలక్ష్మి , డి. అఖిల్, సుమంత్, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులపట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం తగదు

బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :



రైతులపట్ల కేంద్ర ప్రభుత్వం నిర ంకుశంగా వ్య వహరించడం తగదని సీపీఎం బద్వేలు పట్టణ నాయకులు ముడియం చిన్ని పేర్కొన్నారు. శుక్ర వారం రైతులపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసి స్తూ బద్వేలు పట్టణంలోని పూలే వగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా గతంలో రైతుల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా ఢిల్లీకి వెళ్తున్న రైతుల పట్ల బీజేపీ ప్రభుత్వం కాల్పులు చేయించడం దారుణమన్నారు. ఈ దాడిలో రైతు మరణించిన సంగతి తెలిసిందేనని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించడంతో పాటు పంట రుణాలను మాఫీ చేసి ఆత్మహ త్యల నుంచి రైతులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమం లో పలువురు

## బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నియంత్రణపై పటిష్ట చర్యలు

చిట్వేలి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నియంత్రించేందుకు పటిష్ట చర్యలను చేపట్టినట్లు రాజంపేట డీడీ ఎర్రంశెట్టి విజయభాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు, అన్నమయ్య జిల్లాల సరిహద్దు అనుంపల్లి ఫారెస్ట్ చెక్‌పోస్టును సందర్శించారు. కోళ్ల రాకపోకల నియంత్రణ చర్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిఘా పటిష్టంగా అమలు చేయాలన్నారు. కలెక్టర్ పేరు మీద కోళ్ల రవాణా నిషేదం ఉన్న బ్యానర్లు ఏర్పాటు చేయించారు. డీడీతో పాటు స్థానిక ఏడీ కేడీ ప్రసాద్, డా.భువనేశ్వరి, ఐఏఎస్ మని, గోపాలమిత్ర సుబ్బయ్య, డీఈవో నాయక్, చెక్ పోస్టు పోలీస్ శివ పాల్గొన్నారు.

## కడప టుటౌన్ సీఐగా ఇబ్రహీం బాధ్యతలు

కడప క్రైం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



కడప టుటౌన్ అప్‌గ్రేడ్ పీఎస్ సీఐగా జి.ఇబ్రహీం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా బనగానపల్లెకు చెందిన ఇబ్రహీం 2009 బ్యాచ్‌లో ఎస్సైగా పోలీశాఖలో ఉద్యోగంలో చేరారు. జిల్లాలోని ప్రొద్దుటూరు టుటౌన్ ఎస్సైగా విధుల్లో చేరారు. ఆయన పలు పీఎస్‌లలో ఎస్సైగా పని చేశారు. 2021లో సీఐగా పదోన్నతి పొందిన ఇబ్రహీం కర్నూలు సీఐడీలో ఏడాది పాటు పని చేశారు. తరువాత ప్రొద్దుటూరు టుటౌన్ సీఐగా పని చేస్తుండగా కడప టుటౌన్ సీఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు కృషి చేస్తానన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్దే ముఖ్యమంత్రి ధ్యేయం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షత న ఏర్పాటు చేసిన సమావేశంలో నాల్గవ విడత వైఎస్‌ఆర్ ఆసరా చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో 1491 సంఘాలు ఉండగా 14388మంది మహిళలకు నాల్గవ విడత కింద రూ.14.91కోట్లు వైఎస్‌ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆసరా నిధులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సబ్సిడీ రుణాలను కూడా మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. స్వయం సహాయక గ్రూపు సభ్యులు ఐక్యంగా ఉండి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్ చైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మెప్మా సిఎంఎం రవి, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పొన్నంపల్లెలో బాబు స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో బాబు స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సంజామలల మోటులో తెదేపా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. 18 ఏళ్ల నండిన మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి 18వేలు తల్లికి వందనం పేరుతో అందజేయడం జరుగుతుందన్నారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, విద్యార్థులు ఇంట్లో ఎంత మంది ఉంటే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పాపిరెడ్డి కొండయ్య యాదవ్, సూర్య పెద్దిరాజు, సుహాసిని, గురు శైలజ, లీలావతి, హేమలత, లక్ష్మీ, అనసూయ, సుజాత, రమాదేవి, జ్యోతి, సుబ్బరత్నం, సరోజమ్మ, మారెన్న, ఆంజనేయులు, దస్తగిరి, నాగేష్, మునిరెడ్డి, గురువయ్య, మహేష్, రాజ, మహదేవుడు, బాల గంగరాజు, స్వామిదాస్, ఓబులేసు, ప్రభాకర్, ఇసాక్, ఆదాం, బాల వెంకటేష్, మునిశేఖర్, రాజరెడ్డి, రామకృష్ణ, నాగన్న, సుబ్బరాయుడు, అంకాల్, కొండయ్య, వెంకటకృష్ణ, సుదర్శన్‌రెడ్డి,గాబ్రియల్, తెదేపా నాయకులు,దేవగుడిఅభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

దువ్వూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:



వైకాపా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లని వాటి కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వూరులోని కామనూరు రోడ్డులో రూ.20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధి లేదని విమర్శించడం శోచనీయమన్నారు. 14 నుంచి 19 వరకు తెదేపా హయాంలో ఒక్కరికి కూడా ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. వైకాపా పాలనలో సుమారు వేల కొలది ఇంటి స్థలాలు ఇచ్చామన్నారు. అభివృద్ధి గురించి వస్తే మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దువ్వూరులో ఉండేదని, 2వది చింతకుంటలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు కింద అన్ని గ్రామాల్లో పాఠశాలలు రూపుదిద్దుకున్నాయన్నారు. సచివాలయ పరిధిలో సుమారు రూ.కోటితో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, తదితర వాటిని నిర్మించడం జరిగిందని సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మండల పరిధిలోని జిల్లెల్ల, పెద్దబాకరాపురానికి రూ.35లక్షలు మంజూరయ్యాయని వాటి నిర్మాణం కూడా చేపడతామన్నారు. బుక్కాయపల్లెలో సీసీ రోడ్డుకు రూ.10లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. నేలటూరు దగ్గర కాజ్‌వే సుమారు రూ.2కోట్లతో నిర్మించామన్నారు. మండలంలో రూ.3కోట్లతో వివిధ అభివృద్ధి పనులు 10 రోజుల్లో పూర్తవుతాయన్నారు. సీసీ రోడ్డు పనుల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని గతంలో వర్షం వస్తే నీరు నిలిచేదని వాటిని తొలగించేందుకు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ హరినాథ్‌రెడ్డి, దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా అభ్యర్థిని నేనే.. వైసీపీ ఓటమే అందరి కర్తవ్యం

### - రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి




సంబేపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

ఎన్నికల సమయం ఆసన్నమైంది రాయచోటి నియోజకవర్గంలో వైసీపీని ఓడించడమే మనందరి కర్తవ్యమని రాబోయే ఎన్నికల్లో రాయచోటి తెదేపా అభ్యర్థిని నేనే అవుతానని ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మీ అందరిపై ఉందని రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సంబేపల్లె మండలం గుట్టపల్లి వద్ద శతమానం భవతి కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాయచోటిలో టీడీపీ బాధ్యతలు గతంలో పాలకొండ్రాయుడు మోశాడని 2014 ఎన్నికల నుంచి తాను ముందుకొచ్చి ఆ బాధ్యతలను గత 10 సంవత్సరాలుగా తన భుజస్కంధాలపై వేసుకొని పార్టీని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి, టీడీపీ మండల శాఖాధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్, నారా ప్రభాకర్ నాయుడు, మదిరెడ్డి రమేష్‌రెడ్డి, బోనమల్ల ఖాదర్‌వల్లీ, ప్రభాకర్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, వేణుగోపాల్ నాయుడు, మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, బి.నర్సింహారెడ్డి, రౌతుకుంట ఖాదర్‌వల్లీ రాహుల్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొవ్వూరి దివ్యకుమార్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, ధనుంజయ, మహ్మద్, పలువురు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు త్రీవీలర్ స్కూటీలు పంపిణీ

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



పులివెందులలోని బాకరాపురంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైఎస్‌ఆర్‌సీపీ నేత వైఎస్ భాస్కర్‌రెడ్డి 74వ పుట్టినరోజు పురస్కరించుకుని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన 18 త్రీవీలర్ స్కూటీలను దివ్యాంగులకు ఇచ్చి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు అవినాష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు త్రీవీలర్ స్కూటీలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- పులివెందుల టౌన్ :** పులివెందుల నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో ఉన్న అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలరు లక్ష్మీప్రసన్న, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు పద్మనాభరెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌలి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

### డాక్టర్ వి. మల్లేష్ జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి

బద్వేలు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :



ఈరోజు బద్వేల్ మండల పరిషత్ అధికారి కార్యాలయం నందు తొట్టిగారి పల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి గారిని డాక్టర్ పి జోష్నా స్వర్ణలత ఆధ్వర్యంలో పల్స్ పోలియో బూత్ వాలంటీర్లకు మార్చి మూడో తారీకు జరుగు జాతీయ పోలియో దినోత్సవ సందర్భంగా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, ఉప జిల్లా వైద్య మరియుఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ పోలియో రహితసమాజం నిర్మిద్దాం ప్రతి అప్పుడేపుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వరకు అదనపు పోలియో చుక్కలు వేయించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసినదిగా పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మరియు మండల ఎడ్యుకేషన్ అధికారిని, మరియు శిశు శిశు అభివృద్ధి అధికారిని మాట్లాడుతూ అదనపు పోలియో చుక్కలు అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల వరకు వేయించ వసినదిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలియో రహిత సమాజం నిర్మిద్దాం అని పేర్కొన్నది, ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ, మండలంలోని ఐ రిస్క్ ఉన్న గ్రామాలను ఇటిక బట్టిల దగ్గర కన్స్ట్రక్షన్ సైట్ల దగ్గర, వలస కూలీలు వారిని గుర్తించి వారి ఇండ్లలోని ఐదు సంవత్సరాల పిల్లలందరికి కూడా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దాం అని పేర్కొనడమైనది, ఆనంతరము పోలియో చుక్కలు బూతుల్లో ఏ విధంగా వేయాలో వి.వి.ఎం గురించి పోలియో వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను గురించి హౌస్ టు హౌస్ సర్వేను గురించి, రిపోర్ట్స్ ను గురించి వివరించడం అయినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పి జోష్నా స్వర్ణలత డాక్టర్ జె వినయ్ కుమార్,డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌమ్య మండలాభివృద్ధి కారి తిమ్మయ్య మండల విద్యాధికారిని ప్రమీల, శిశు అభివృద్దికారిని శ్రీదేవి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ కే.వెంకటమ్మ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయురాల్లో ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, వాలంటీర్స్ పాల్గొనడం అయినది.

## ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

### - పోలీసులు సమర్థవంతంగా పని చేయాలి - డిఎస్పీ సుధాకర్

రాయచోటి, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :



రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో శాంతీయుతంగా నిర్వహించాలని, పోలీసులు సమర్థవంతంగా పని చేయాలని డిఎస్పీ సుధాకర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో ఉన్న సిఐలు, ఎస్ఐలతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసు సిబ్బంది నిర్వహించాల్సిన ఉద్యోగ నిర్వహణలో చేయాల్సిన, చేయకూడని పనుల గురించి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ సుధాకర్ మాట్లాడుతూ పోలింగ్ జరిగే ప్రాంతాలలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరిశీలించి సంబంధిత అధికారులతో పాటు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఏ పోలింగ్ కేంద్రాలలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు విషయాలను పోలీసు అధికారులతో ఆరాతీసి ఆ సమయంలో తీసుకోవాల్సిన భద్రతా పరమైన చర్యలు గురించి తీసుకోవాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో కావాల్సిన మౌళిక సదుపాయాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. రైల్వేకోడూరు సిఐ ఆధ్వర్యంలో ఏఆర్ సిబ్బందికి రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాబోయే రోజుల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, సమస్యను ఆదుపులోకి తీసుకవచ్చే విధంగా ప్రతిఒక్క పోలీసు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిఐలు పోలీసులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులకు 48 గంటలలో చర్యలు తీసుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :



ఎన్నికలకు సంబంధించి మీడియాలో వస్తున్న ఫిర్యాదులకు 48 గంటలలో తగు చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో సాధారణ ఎన్నికలు 2024పై సంసిద్ధత గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఈ సమావేశానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ఫారంలను పెండింగ్‌లో ఉంచరాదని, వాటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సెంటర్లలో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా వివిధ రాజకీయ పార్టీలతో సమీక్షించుకొని కౌంటింగ్ కేంద్రాలను ఎంపిక చేసుకోవాలన్నారు. పిఓలు, ఎపిఓలు తగినంత మంది ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ఎన్నిలక కమిషన్ ఆదేశాలు అనుసరించి అన్నమయ్య జిల్లాలో ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్దం కావాలని కలెక్టరేట్ సిబ్బందిని, నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఫిర్యాదులకు 48 గంటలలో తగు చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్‌గా మాధవిలత బాధ్యతలు స్వీకరణ

సిద్ధవటం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:



సిద్ధవటం డిప్యూటీ తహసీల్దార్‌గా మాధవిలత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.కడప కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న మాధవిలత బదిలీపై సిద్ధవటం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## కెఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ ఆరేనా ప్రారంభం



కడప ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో భారత దేశంలోనే అతి పెద్ద (ఎత్తు పరంగా) రెండవ ఇండోర్ స్టేడియాన్ని కళాశాల, కరస్పాండెంట్,ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల రాజేశ్వరమ్మ మాట్లాడుచూ ఈ ఇండోర్ స్టేడియంలో ఆధునిక వసతులతో కూడిన జిమ్,బ్యాట్ మెంటెన్, బాస్కెట్ బాల్, వాలీ బాల్, సిస్టో బాల్ వంటి క్రీడల కోర్టులను ఏర్పాటు చేయగా, ప్రేక్షకులు వీక్షించడానికి 2000 మంది సీటింగ్ కెపాసిటీ గల గ్యాలరీ, మరియు 100 మంది సీటింగ్ కెపాసిటీ గల వి.ఐ.పి లాంజ్ సెంట్రలైజ్ ఎయిర్ కూలర్ 2.5 ఎకరముల విస్తీర్ణంలో దాదాపు ఎనిమిది కోట్ల వ్యయంతో నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ సంధ్బంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుచూ ఇండోర్ స్టేడియం నిర్మించడం మా తండ్రి కందుల గ్రూప్ విద్యా సంస్థల అధిపతి స్వర్గీయ కందుల శివానంద రెడ్డి గారి కల అని ఆయన కల నేరవేర్చినందుకు గానూ నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలుపుతూ, కళాశాల యాజమాన్యం క్రీడలకు ఉన్నటువంటి ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థుల అభ్యున్నతికి ఇంత వ్యయం వెచ్చించామని తెలియజేస్తూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడలలో రాణించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ కందుల రాజమోహన్ రెడ్డి వైస్ ఛైర్మెన్ కందుల మదన్ మోహన్ రెడ్డి కరస్పాండెంట్ ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కే.ఓ.ఆర్.ఎం కళాశాల ఛైర్మన్ శనివారపు వెంకట శివారెడ్డి, ప్రముఖ బహుళ జాతీయ సంస్థ జి.ఎన్.డి సొల్యూషన్స్ (బెంగళూరు) సీ.ఈ.వో శివారెడ్డి, ఐసిఐ స్టూడెంట్ చాప్టర్ (విజయ వాడ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ జగదీష్, ఏ.పి.పరిశ్రమల శాఖ సలహాదారులు రాజోలి వీరా రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్. వి.ఎస్.ఎస్. మూర్తి , కే.ఎల్.ఎం.మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి రత్నమ్మ, ప్రైమ్ హాస్పిటల్ ఎం.డీ డాక్టర్ గంగా ప్రసాదరెడ్డి , మృదుల హాస్పిటల్ ఎం.డి డాక్టర్ కమలాకర్ రెడ్డి , కిషోర్ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి శ్యామ్ ప్రసాద్ రెడ్డి శ్యామలా హాస్పిటల్ ఎం డి.డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి డాక్టర్ కిరణ్ కుమార్ పల్లా హాస్పిటల్ అదినేత డాక్టర్ పల్లా అభినవ్, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమ్‌కుమార్ , వివిధ విభాగాదిపతులు, డీన్లు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం వాలంటీర్ల వ్యవస్థ

### ఎమ్మెల్యే మేడా, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజల వద్దకు చేరడంలో వాలంటీర్ల వ్యవస్థ ఎంతో క్రియాశీలకంగా వ్యవ హరిస్తోందని దేశంలోనే ఆదర్శ వ్యవస్థగా మారిందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైరన్ ఆకేపాటి పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో, రూరల్ మండలంలోనూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందిం చిన వాలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులను, ప్రశం సా పత్రాలను మేడా, ఆకేపాటి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజల వద్దకు పరిపాలన తీసుకుని వెళ్తున్నామని వాలంటీర్లతోనే సాధ్యమ న్నారు. పింఛన్లు సకాలంలో లబ్దిదారులకు చేరుతున్నాయంటే సచివాలయ పని తీరే సాక్ష్యమన్నారు. నియోజకవర్గంలో వాలంటీర్ల పనితీరు దృష్టిలో ఉంచు కుని తాను ఎంఆర్‌కెఎస్ కన్‌స్ట్రక్షన్ ద్వారా ప్రోత్సాహకాలు అందజేసినట్లు చెప్పారు. రాజం పేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, వైస్‌ఛైరన్ మర్రిరవి, వైకాపా నేతలు వడ్డె రమణ, వెంకటరమణారెడ్డి, రాము యాదవ్, నవీన్‌కుమార్, మిరియాల సురేఖ, పసుపులేటి సుధాకర్, ఇన్‌చార్జి ఎంపిడిఓ బాలమునిస్వామి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోలి మురళీరెడ్డి, దాసరి పెంచలయ్య పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

రాయచోటి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :



రాయచోటి నియోజకవర్గం గొర్లముదివీడు పంచాయతీ గుట్ట కింద హరిజనవాడకు చెందిన వైసిపి కార్యకర్తలు శుక్రవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్ రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో మండితాడు మహేష్, నాగేంద్ర, సుధాకర్, అంజి, చరణ్‌సాయి, నాగార్జున, ఎల్లయ్య, కొంత మంది చేరారు. తెలుగుదేశం పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుంద ని రాంప్రసాద్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

## కార్యకర్తలు, నాయకులు సైనికుల వలె పనిచేయాలి

### ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్తః



త్వరలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు సైనికుల వలె పనిచేసి పార్టీని గెలిపించాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు అన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి స్వగృహం కోటపల్లెలో పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29 నుంచి పీలేరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీలేరులో జరిగిన అభివద్దిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో చిన్న చిన్న విభేదాలను పక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా పనిచేసి ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించి జగనన్నను మరోసారి సీఎం చేయాలని కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాదరెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త విలేకరులు కావలెను

వార్త దినపత్రిక నందు పనిచేయుటకు క్రింద తెలిపిన మండలాల వారిగా అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

కడప జిల్లా
కడప కలెక్టరేట్, వల్లూరు, అట్లూరు, కాశినయన.

అన్నమయ్య జిల్లా
పుల్లంపేట, నందలూరు, సుండుపల్లి, గుర్రంకొండ, వాయల్పాడు, పెనగలూరు.

సంప్రదించవలసిన చిరునామా:
వార్త ప్రాంతీయ కార్యాలయం, రాజీవ్‌పార్కు దగ్గర, హౌసింగ్‌బోర్డు కాలని, కడప. సెల్: 9848787289, 8919566086.
ఇంటర్వ్యూ తేది: 19-02-2024 (సోమవారం)